# గడ్డిపాటి పగటివేషధారులు

అమ్మమ్మగారి ఊరు చల్లపల్లి కి దగ్గరలో వీరంకిలాకు అని ఒక మోస్తరు పెద్ద ఊరు ఉంది...అక్కడికి సమీపంలో ఉన్న "గడ్డిపాడు" పగటివేషాలకి ప్రసిద్ధి. దాదాపు రెండు వందల సంవత్సరాల నుంచి ఆ గ్రామవాసులు అయిన పల్లావజ్ఝల వారు, శ్రీకారం వారు, కూచి వారు, బెల్లం కొండవారు, బాపట్ల వారు, కవుల వారు ఈ పగటి వేషధారణలో ప్రసిద్ధులని ప్రతీతి. పల్లావజ్ఝల వేంకట్రామయ్య అనే బ్రాహ్మణుడు ఈ కళకి వన్నె తెచ్చాడు అని నానుడి.

ఈ పగటివేషాలలో దాదాపు అరవై రకాల చిత్ర విచిత్ర వేషాలు ఉన్నాయి అని చెపుతారు. అందులో కొన్ని మన నిత్య జీవితానికి సంబంధించినవి, కొన్ని పౌరాణికాలకు, కొన్ని కల్పనలు, మరి కొన్ని హాస్యరస పూరితమయినవి. వేషానికి తగ్గ అభినయం, వాచికం అతి చమత్కారంగా చేసి ప్రజలని వినోదింపచేయుటమే ఈ కళ ప్రధానోద్దేశం.

కానీ రాను రాను ఈ కళ కనుమరుగు అయిపోతోంది. ఇలాంటి అద్భుత కళలని పరిరక్షించి, మన పిల్లలకి ఈ కళారూపాలని అందించే బాధ్యత మనలాంటి వ్యక్తుల మీదే ఉంది.ఏమంటారు ?

మీ వంశీ

Keywords: gaDDipADu, vIranki lAku, krishNA jillA, challapalli, pagaTi vEshadhaarulu, pagaTi vEshadhArulu, vallaavajjhala vaaru, SrIkAram vaaru, koochi vaaru, bellam konDavaaru, baapaTla vaaru, kavula vaaru



PDF created with pdfFactory trial version www.pdffactory.com